765) పాడి

ప॥ నీమాయ లింతేకాక నీరజనాభుడ యివి। నామది నిజమనెట్టు నమ్మేదయ్యా॥

చ॥ బాలుడనైనే జన్నుబాలు దాగేనాడు। వోలి ననుష్ఠానము లెందుండెనయ్యా।

***************************************************************************



***************************************************************************

చాలి యానేనె బ్రహ్మచారినయినమీద। వాలి యవె యెందుండి వచ్చెనయ్యా॥

చ॥ నేను దినదినమును నిద్దురవోయేవేళ। పూని నిత్యకర్మము లెందుండెనయ్యా।
జ్ఞానముతో మేలుకొని సంసారినైనవేళ। ఆనుకొని యెందుండి అంటుకొనెనయ్యా॥

చ॥ యేడ కర్మ మేడ ధర్మ మింతలో సన్యాసైతే। వేడుకకివియెల్లా నీవిలాసాలు।
జాడ నీమనసువస్తే సరుగ గరుణింతువు। వోడక శ్రీవేంకటేశ వున్నసుద్దులేటికి॥